కర్మ సంగ్రహము

Slno. 762

నమః పరమ ఋషిభ్యః. నం ౫

కర్మసంగ్రహము.

—❀—

మేలుపొందఁగోరవాఁడెవ్వఁడేనియుండాఁ గోరుమేలునకు విరోధించుకోర్కెలేమున్నవో నది యొనగూర్చుటకు సర్వేశ్వరుండు పూనుకని యుండ మనుష్యులు మేలు పొందలేకుండుటకు హేతువే మనితలపోయుచో జన్మాంతరంబులందు నీజన్మంబు నందును మనము సేసిన చెడుతలంపులె పాపములై పరిణమింపఁగలిగిన యనర్థంబులే యని తెలియ వచ్చును. అట్టిచెడుతలంపు లెవ్వియన్నను- ఒరుని సుఖమునకు భంగము వచ్చుటఁజూడక తనసుఖంబుగోరుట- ఒరునిసుఖము సైరింపఁజాలక యందుకడ్డము సేయఁగోరుట- ఇంక మంచివాలంపెయ్యెటయన్నను- తనవంటి వారలుం దానును బాయందు లట్టివం ఏకొని సుఖంబనుభవించుతలంపు. ఇట్టితలంపులు మనకరుదనియు మున్ను చెప్పినచెడుతలంపులే తరుచనియు నెఱుంగుటకు వారివారి మనంబులే సాక్షులుగాన నిందుకుసాధకయుక్తులు వేఱుగాఁజెప్పఁబనిలేదు- ఇట్టిచెడుతలంపులు పిన్ననాటనుండిమన, మనసు జనించినను. గ్రొత్తట పూర్వజన్మంబుల నిట్టి

రికారింపఁజేసెను చుండుట గాంచి యూహించవలయును. అగ
దునున్నట్లుగా మానవులు వ్యాపారములు సేసినవారలకు వ
ారములు సేయుటకుఁ దావశ్యకము. అటు సేయకుం
డుట తనకు ఋణమిచ్చినవానికి ఋణము దీర్పక
యుండుటవంటిది. ఒకనికి ఋణము దీర్పక మఱి
యొకనికి ఋణమిచ్చిన నది తనకు సాధకము గాదు
గదా. మీదిమిక్కిలి బాధకమే యగును. అట్టి దయ
పకారుల కుపకారములు సేయక యున్నవారికి వక
రించుట యంతయు నపకారవ్యాపారమును బట్టి వారల
కుపకారములు సేయవలయును. ఈశ్వరుండు మనకు
సృష్ట్యాది కార్యములం జేయుచోఁ దత్తత్కార్యాభి
మానుల గునట్టి మహోత్కృష్టకర్తవ్యములం జేసిన కొందఱు
జీవులం బెట్టియున్నాఁడు. నేమనటి సృష్ట్యవిశేషంబు
లం జేయువారలను వానిలోఁ జేర్చుచున్నాఁడు. ఆ
ట్టి నియుక్తకార్యముల నన్వయించువారలకుం గార్య
విశేషమునుంబట్టి బ్రహ్మవిష్ణురుద్రాది నామములే యగు
ను. ఈ నామములకుం బర్యవసానము ఈశ్వరుని యందే
యయినను రాజ్యకార్యాధికారములు సేయు రాజా
నం బర్యవసించిన నొక్కొక్క యేకదేశాధికారములం
దనేకులని యధికారినామములు పెట్టినట్లు తత్తన్నా
మములు వారలకుఁ బెట్టియున్నాఁడు. వారలయ
ధికారములకు ననుగుణముగ సృజింపఁబడినవి.

లెల్ల దేవతలచేత నుపకరింపఁబడువారలె గాన వా రల నారాధించు యజ్ఞములం గల్పించి వానిం జూచి యానందించునట్లు వారలకు నుపకారములం గల్పించి యవియును హవిర్భాగములను సేరం దారలమృతభో క్తులగునట్లు కల్పించి దానం బ్రీతులై యుపసేయు ప్ర జలకు నభీష్టఫలంబులొసంగునట్లు కల్పించెం గాన వారలు సేసినవియుఁ జేయనవియునగు నుపకారం బులకై యజ్ఞములఁ జేయుట మనుష్యులకు నావశ్యక ము. అట్లు సేయని వారలీశ్వర నిగ్రహపాత్రంబులగు దురు.

శ్లో॥ సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురో వాచ ప్రజాపతిః। అనేన ప్రసవిష్యధ్వమేష వోఽస్త్వి ష్టకామధుక్। దేవాన్ భావయతానేన తే దేవా భావ యంతు వః। పరస్పరం భావయన్తః శ్రేయః పరమవా ప్స్యథ। ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే య జ్ఞభావితాః। తైర్దత్తానప్రదాయైభ్యో యో భుఙ్క్తే స్తే న ఏవ సః। యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః। భుఞ్జతే త్వఘం పాపా యే పచన్త్యాత్మ కారణాత్ ॥ అని భగవద్గీతాతృతీయాధ్యాయమున నీయర్థంబె చెప్పంబడినది.

యజ్ఞంబులలోఁ బశుయాగములు పశుహిం సారూపంబులు గాన నవి యధర్మ పర్యవసానములగు

[illegible] స్వర్గలోక సుఖానుభవ [illegible] ప్రాప్తి
[illegible] ప్రీతి [illegible] అగుచు [illegible]
[illegible] మనసీయర్థ [illegible] వేదాదే తెలు
[illegible] బడుచున్నది

త్రొల్లి లోకోపకారంబునకై శరీరక్లేశాదివు లస్వరంబులగు తపఃప్రభావంబుల నీశ్వర ప్రసాదంబు వడసి దివ్యదర్శనద్వారంబున నతండు దయచేసిన మంత్రంబులును వాని కృత్యంబులవి నియోగించు విధంబులును జెంది యవి శిష్యపరంపరాముఖంబున నవిచ్ఛిన్నంబగునట్లు వేద సంప్రదాయంబు నడపిన పరమర్షు లుత్తమ స్థానములం జెంది యట్టి వేదంబుల మనకు పఠింపుచుండం బ్రసన్నులగుచు నాశీర్వాదంబులం జేయుదురు - అట్టి వారలయెడ నుపకారస్మృతి గలిగి స్వాధ్యాయపారాయణ ప్రవచనంబుల వారల నానందింపఁజేయుట యావశ్యకము.

శ్రు- జాయమానో వై బ్రాహ్మణ స్త్రిభిరృణవా జాయతే- బ్రహ్మచర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః- అనుశ్రుతి దేవర్షి పితృ ప్రీణనం బావశ్యకంబని ఋణశాస్త్రమునం దెలుపుచున్నది- అయితే నీ శ్రుతిలో సంతానోత్పత్తి పితృఋణ విమోచన మగునట్లు గానవచ్చుచున్నది గాన సంతానముం [illegible] మనపిమ్మట శ్రాద్ధాది క్రియలంబ

ని వేదని యిచ్చెదుకు - అట్లుగాదు. సంతానముచే నైన పితృఋణంబు దీరునను మాటకు సంతానమును వారి బు వృద్ధిం జెంది వారలాచరించు శ్రాద్ధంబుల వలనం బితృదేవతల కుపకారంబగుం గాన సంతానోత్పత్తి శ్రాద్ధాది ద్వారంబుననే పితృఋణ విమోచకంబగునని తాత్పర్యము - తన తండ్రికిం బితృఋణవిమోచనము తాను శ్రాద్ధంబులు యథాక్రమంబుగానొనర్చుచుండినం గాని కాదు గదా - వాని ఋణంబు తీర్పనికై అంతతాను సత్కర్మంబు లాచరింపకున్నం దీరునే - బ్రహ్మచర్యంబున ఋషి ఋణంబు దీరునను మాటకును సాంగ వేదాధ్యయనంబుం జేసి శిష్యసమూహంబున వృద్ధి బొందించినం దీరునని నీ తాత్పర్యము.

అట్టి కర్మంబులును నిత్యనైమిత్తిక కామ్య భేదంబున మూడు తెగలు.

అందు నిత్యనైమిత్తికంబులు సేయకున్నం బ్రత్యవాయంబు గలిగించును గాన.

అత ఊర్ధ్వం త్రయోప్యేతే యథా కాలమసంస్కృతాః- సావిత్రీపతితా వ్రాత్యా భవన్త్యార్యవిగర్హితాః॥

యో౽నధీత్య ద్విజో వేదమన్యత్ర కురుతే శ్రమమ్। స జీవన్నేవ శూద్రత్వమాశు గచ్ఛతి సాన్వయః॥

అకుర్వన్విహితం కర్మ నిన్దితం చ సమాచరన్ ।ప్రసక్తశ్చేంద్రియార్థేషు నరః పతనమృచ్ఛతి

అని యిట్లు ప్రత్యవాయంబు స్మృతులం జెప్పంబడినది-

ఇందుం గొందఱవి సేయకున్నం బ్రత్యవాయంబు వచ్చుననుట కియ్యకొనరు- మఱియేమన్నను- ఇవి సేయుచో మున్ను చేసిన పాపంబులు వోవును- అవి సేయకున్నచో నప్పాపంబులు నిలిచి యుండుననుటయే ప్రత్యవాయము చెప్పువచనముల కెల్ల నర్థము నిత్యముగాం జేయుచున్న యుదక ప్రాశనంబులం జెప్పుచున్న- సూర్యశ్చ- ఆపఃపునంతు- అగ్నిశ్చ అను మంత్రముల నివి పాపంబులం బోంగొట్టుననుట స్పష్టముగాం గానవచ్చుచున్నది- అని చెప్పుదురు- ఇందుం బ్రథమపక్షమే వచన స్వరసిద్ధము-

నిత్యనైమిత్తికంబులు ప్రత్యవాయంబు నడంచుచుండియు నభ్యుదయ ఫలంబులుం గూడ నొసంగుచుండును- అందుకు మయి వర్చోబలమోజో నిధత్త ఇత్యాది మంత్ర లింగములే సాధకములు.

త్రయో ధర్మస్కంధా ఇత్యాది ఛాందోగ్యవాక్యము మూడాశ్రమంబులు నుత్తమలోక హేతువులనియుం జతుర్థాశ్రమము మోక్షప్రదంబనియుం జెప్పుచున్నది- తద్యథామ్రే ఫలార్థే నిమిత్తే ఛాయాగంధ ఇత్యనూత్పద్యేతే ఏవం ధర్మంచర్యమాణం అర్థా అనూత్పద్యంతే అని యాపస్తంబసూత్రం

కర్మలకు - అక్రతునిమిత్త ఇత్యాది ప్రోక్త స్మృ
త్యుక్తైర్నానా-ఫలవత్త్వం నానాద్ప్రా గ్నిత్యానాం కర
మణాం స్మృతి॥ అని విశ్వరూపాచార్యుల వాక్యము.

వేదోదితం స్వకం కర్మ నిత్యం కుర్యాదతన్ద్రి
తః। తద్ధి కుర్వన్యథా శక్తి ప్రాప్నోతి పరమాం గతిమ్-
అని మనుస్మృతి.

న కర్మణా న ప్రజయా ధనేన త్యాగే నైకే
అమృతత్వమానశుః- అను శ్రుతియందు కర్మములు
మోక్షసాధనంబనుట నిషిద్ధంబయ్యె నే యందురు-
కాను- సాక్షాన్మోక్ష సాధనము జ్ఞాన విశేషంబె- అ
యిన నివి జ్ఞానోత్పత్తి కొండె జ్ఞానేచ్ఛోత్పత్తికొం
డె సాధనంబులయి పరంపరచే మోక్ష సాధనంబులు
నగును- తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషం
తి యజ్ఞేన దానేన తపసానాశకేన అను శ్రుతి యీ
యర్థమును తెల్పుచున్నది - అత ఏవచాగ్నీన్ధనా
ద్యనపేక్షా అనియు సర్వాపేక్షా చ యజ్ఞాది శ్రుతేర
శ్వవత్ అనియు రెండధికరణంబులనిది తెల్లమగును.

ఇట్లు నిత్యకర్మంబులకుం బ్రత్యవాయ పరి
హారంబును పుణ్యలోక ప్రాప్తియను నభ్యుదయం
బును నిశ్శ్రేయసానుకూల బ్రహ్మజ్ఞానంబునను మూడు
ఫలంబులు గలవు- అట్లైనచో నివి ప్రతి దినంబును
మూడు మాఱులు ప్రకటింప వలయునా యేం

శుద్ధ్యనురోధతః॥ అని యద్వైతవార్తికకారవచనము

కామ్యకర్మంబులును ఫలసంగము విడిచి సేయుచో నిత్యతుల్యములే యగును మోక్షేచ్ఛకలవారలు నిత్యనైమిత్తికములం దప్పక సేయవలయును. కామ్యములు చేసినం జేయవచ్చును- అన్నికర్మములయందును ఫలసంగకర్తృత్వములవిడువ వలయును.

యోగస్థః కురు కర్మాణి సంగంత్యక్త్వా ధనఞ్జయ। సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే। కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన। మా కర్మఫలహేతుర్భూర్మా తే సఙ్గోస్త్వకర్మణి॥ అనియును భగవద్గీతావచనములు-

ఇట్లు నిత్యనైమిత్తిక కర్మములు సంసారకంబులును మోక్షప్రయుక్తంబులునని రెండు తెఱంగులయ్యె- విహితత్వమాత్రబుద్ధిం జేయునవి సంసారకములు- ఫలసంగము విడిచియీశ్వరార్పణ బుద్ధిచేతం జేయునవి వివిదిషాద్వారముననుండి వేదనద్వారంబుననుండి మోక్షప్రయుక్తంబులగును.

ఇట్లు ఫలసంగము మోక్ష విరోధియయినచోఁ బరమప్రమాణంబగు వేదమున నిట్టిఫలముం గోరువారలిట్టి కర్మములం జేయవలయునని యేల విధింపవలెనన్నను- వినుండు.

కర్మజైమిని న్యాయసంగ్రాహులు కర్తృస్వతంత్రము

గులును రజః ప్రచురులును తమః ప్రచురులునని మూ
డు తెగలవారగుచుందురు. వీరలు వరుస నుత్తమ మ
ధ్యమాధములనఁబడుదురు. ఇందు సత్త్వ ప్రచురులు
మోక్షార్హులగుదురు. గాని యితరులట్లుగారు. వీర
లవిభాగము లెస్సగా గుణత్రయ సంగ్రహమునం దె
లుపంబడునందుం జూచికొనునది. రజస్తమః ప్రచు
రులు వర్తమాన జన్మమున మోక్షార్హులు గాకుం
డుటచే వారలకు వలయు నభీష్టములం జెప్పకున్న
చోఁ జెడుదురు గాన మాతాపితృసహస్రములకంటె
నువత్సలతరుండగు నీశ్వరుని శాసనంబగు వేదము
వారివారి యిష్టలాభము లెల్లనుపదేశించు నంతు
మోక్షార్థితనకు వలయు విధులనే గ్రహించి ఫలకా
మనలు విడుచునది. ఈయర్థంబె భగవద్గీతలలో త్రై
గుణ్య విషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున। అని
యు. యావానర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే।
తావాన్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః. అ
నియుం జెప్పంబడినది.

ఇట్లు వేదోక్తములగు కర్మంబులు ఫలసంగ
ము విడిచి చేయుచుండం గ్రమమునం దనంతరనె
స్థితప్రజ్ఞతయను నధికారముగలిగి జ్ఞానసంపన్నుం
డై పరమాత్మధ్యానమున మోక్షము చెందు నిట్లు

కర్మము౦౦ జేయుచున్నను కర్తృత్వాభిమానము [illegible]
[illegible] యాత్మ [illegible]
[illegible] యున్నంబడును.

[illegible] మనీషి
[illegible]
[illegible] పార్థ
[illegible]
దోచ్యతే. అనియు భగవద్గీతల యందుం జెప్పంబ
డినది.

ఇట్లు యజ్ఞ దాన తపః ప్రభృతులగు సత్క
ర్మములు జేయుచుండుట యస్మిద్విధములను శ్రే
యస్కరము.

యజ్ఞాది నిరూపణము [illegible]బులగు
యజ్ఞ సంగ్రహములం జూచునది.

ఇది శ్రీ పరవస్తు వేంకటరంగాచార్య

లయ్యవారలుంగారిచే రచియింపంబ

డిన కర్మ సంగ్రహము.

VIZAGAPATAM.
Printed by A. C. Shrinivasacharier.
Asha Press. 1874.

પત્ર ૨૪

నమః పరమఋషిభ్యః.

అలంకార సంగ్రహము.

మేలుఁగీడులం బ్రవృత్తినివృత్తులం బుట్టించుట శబ్దప్రమాణమునకు ముఖ్యప్రయోజనము - అట్టి శబ్దప్రమాణమే శాస్త్రమనంబడును - అది ప్రభుసంమితంబును సుహృత్సంమితంబును కాంతాసంమితంబునని మూఁడు విధములనుండును - అందు విధివాక్యంబు లెల్లం బ్రభుసంమితములు ఒకండిట్టి పని చేసి మేలుం జెందెననియు మఱియొక్కం డిట్టి పని చేసి కీడుం జెందెననియు నిదర్శనంబులం జెప్పి యీ పని సేయుట మేలీ పని సేయుట కీడని తెల్పునది సుహృత్సంమితము - మఱియొక్క విషయముం జెప్పుచుండునంత నా యిది మేలిది కీడని తెలియుటకుం దగిన చతురోక్తి కాంతాసంమితము - తఱుచుగా వేదము ప్రభుసంమితము - పురాణము సుహృత్సంమితము - కావ్యము కాంతాసంమితము - చమత్కారముం బుట్టించు కవిప్రబంధము కావ్యము - చమత్కారమనఁగా విలక్షణానందము - చమత్కారోక్తులు మంచిమాటలను విన నింపు లేనివారికి నైన నింపుం బుట్టించును - కావున నే వేదమునం దర్థవాదంబులయందుం బురాణంబులయందుం గూడ నట్టి వాక్యంబు లక్కడక్కడం గలవు.

చమత్కారంబుం బుట్టించు తెలుంగులు రెం

డు గలవు- వ్యంజనమొక్కటి- అలంకారమొక్కటి- వ్యంజనమనఁగా శక్తిలక్షణలలో నొక్క వ్యాపారం బునం జెప్పనర్థంబుగాక మఱియొక్క యర్థం బుం దోపించుట- అట్టి యర్థంబు వ్యంగ్యమనంబ డును- దానిం దోపించు శబ్దము వ్యంజక మనంబ డును.

శబ్దశక్తిమూలంబు నర్థశక్తి మూలంబు ను భయశక్తి మూలంబునని వ్యంజనమునకు మూఁడు తెగలు గలవు- ఉ. వాహినులసర్వతో ముఖవేగంబుగం టివే యని యిట్లు సైన్యంబులం జూచి చెప్పినచో నదు లజలవేగంబుఁ జూచితివే యని యుం దోచునట్టిది శ బ్దశక్తి మూలంబు.

ఆ రాజు పరాక్రమంబు విని రాజులు మోము వంచికొనిరి. అని యిట్లు చెప్పినచో రాజులు ఖిన్ను లయిరని తోచునట్టిది యర్థశక్తి మూలము.

ఇతండు శత్రుపురంబులం గెల్చిన రాజమౌళి యని యిట్లొక్క రాజుం జూచి చెప్పినచోఁ ద్రిపుర సంహారకుండగు చంద్రశేఖరుండని యుం దోచుని ట్టిదుభయశక్తిమూలము. ఇందు శత్రుపురంబులన్న చో నరి నగరంబులన్నని యర్థంబు దోచుంగాన నా భాగంబున నర్థశక్తి- రాజమౌళి యన్నచో నృపశ్రే ష్ఠుండన్న సీయర్థంబు దోచదుగాన నా భాగంబున శబ్ద

శక్తియుం గూఢశ్లేషించెంగాన నిదియుభయశక్తి మూలము

ఇట్లుతోచు నర్థంబులు వ్యంగ్యంబులనంబడు వాని విస్తరంబు వ్యంగ్యసంగ్రహమునం దెల్పంబడు.

అలంకారంబులు- శబ్దాలంకారంబులు నర్థాలంకారంబులు నుభయాలంకారంబులునని మూడు తెగలు.

అనుప్రాసయమక చిత్రపునరుక్తవదాభాసంబులు శబ్దాలంకారంబులు- ఉపమాదులర్థాలంకారంబులు- లాటానుప్రాసంబు నుభయసంసృష్టియు మొదలగునవి యుభయాలంకారంబులు.

అందనుప్రాసంబులు వర్ణానుప్రాసంబును పదానుప్రాసంబునని రెండు.

అందువర్ణానుప్రాసము వ్యంజనమాత్రసామ్యము- అది ఛేకానుప్రాసంబును వృత్త్యనుప్రాసంబునని రెండు విధములనుండును అనేక వ్యంజనంబుల కొక్కమాఱావృత్తి ఛేకానుప్రాసము ఉ- ఇన్దాసు న్దగుడు- ఇందు నకార దకారంబులకావృత్తి- ఒక్కటిగానొండైన నేకంబులొండెం బెక్కుమాఱులావృత్తిం [illegible]చుచో వృత్త్యనుప్రాసము- ఉ- రాముండు కామసమానుండు.

వృత్త్యనుప్రాసాశ్రయంబులగు వృత్తులు మూ

ము- ఉపనాగరికయుం బరుషయుం గోమలయు- అం
దుమాధుర్య వ్యంజక వర్ణంబుల నుపనాగరిక- ఓజో
వ్యంజక వర్ణంబులం బరుష- ప్రసాదవ్యంజక వర్ణం
బులం గోమల- మాధుర్యాదిగుణ లక్షణంబులును- ద
ద్వ్యంజక వర్ణంబులును వ్యంగ్యసంగ్రహంబునం జూ
చునది- ఈవృత్తులె వైదర్భి గౌడీ పాంచాలీ యను
రీతులని వామనాదులందురు.

అర్థంబొక్కటియె కాఁ దాత్పర్య భేదంబు
నం బదంబావర్తించుట లాటానుప్రాసము- ఉ- గుణ
వంతుని లక్ష్మి లక్ష్మి.

ఏకార్థకంబులుగా నివ్యాజస్వరసముదా
యంబులావర్తించినచో యమకము- ఉ- నెలంత
వెలంతపోను.

పద్యాద్యాకారంబులు వ్రాయుటకర్హంబగు
ట చిత్రము అది పద్మబంధఖడ్గబంధము రథబం
ధాది భేదంబుల ననేకవిధము- అదిబంధకవిత్వంబు
లం జూచునది.

భిన్నాకార శబ్దంబులే కార్థంబులగునట్లు దో
చుచున్నచోఁ బునరుక్తవదాభాసము- ఉ- లేనుగా
త్రుండయ్యెనితండు- దండమాలిక యిది.

ఇది శబ్దాలంకార ప్రకరణము.

అర్థాలంకారంబులు- అస్ఫుటప్రతీయమా

కంబులు నస్ఫుటప్రతీయమానంబులు నని రెండు తెగ
లు- అందు మొదటివి సాధర్మ్యవిరోధన్యాయ వైచి
త్ర్యతిరోధాననిబంధనంబులగుటచే నైదు తెగలు- అం
దు సాధర్మ్యనిబంధనంబులుపమాప్రతీపవ్యతిరేకంబు
లు- విరోధవిభావనావిశేషోక్తి విషమచిత్రా సంగ
త్యసంభవ్యన్యోన్యవ్యాఘాతాతద్గుణాధిక విశేషంబులు విరో
ధనిబంధనంబులు- న్యాయమూలములు వాక్యన్యాయ
లోకన్యాయతర్కన్యాయమూలములగుటచే మూడు
తెగలు అందు యథాసంఖ్యపరిసంఖ్యార్థాపత్తివికల్ప
సముచ్చయోత్తరంబులు వాక్యన్యాయమూలములు-
భావికపరివృత్తి, ప్రత్యనీకతద్గుణసమాధిసమస్వభా
వోక్త్యుదాత్తవినోక్తులు లోకన్యాయమూలంబులు-
కావ్యలింగానుమానార్థాంతరన్యాసంబులు తర్కన్యాయ
మూలంబులు- కారణమాలైకావళీ మాలాదీపక సా
రంబులు శృంఖలావైచిత్ర్యమూలంబులు- వ్యాజోక్తి
వక్రోక్తిమీలనసామాన్యంబులు తిరోధానమూలంబులు.

స్ఫుటప్రతీయమానంబులు సాదృశ్యవస్తుర
సభావంబులు ప్రతీయమానములగుటంబట్టి నాల్గు తె
గలు- అందు రూపక పరిణామ సందేహభ్రాంతిమదు
ల్లేఖాపహ్నవోత్ప్రేక్షా రూపకాతిశయోక్తి స్మరణ
తుల్యయోగితా దీపక ప్రతివస్తూపమా దృష్టాంతస
హోక్తి వ్యతిరేకనిదర్శనాశ్లేషంబులు ప్రతీయ

షా నౌపమ్యంబులు- అందునురూపకాదులభేద ప్ర
ధానంబులు. స్మరణాదులు భేద ప్రధానంబులు- స
మాసోక్తి పరికరాక్షేప వ్యాజస్తుత్యుపమేయోప
మానన్వయాతిశయోక్తి పర్యాయోక్త్య ప్రస్తుత ప్ర
శంసా విశేషోక్తులు ప్రతీయమానవస్తుకంబులు-రస
వదలంకారము ప్రతీయమాన రసంబు- ప్రేయ ఊ
ర్జస్వి సమాహితభావోదయభావసంధిభావశబలత
లు ప్రతీయమాన భావంబులు.

ఉపమ పూర్ణ యనియులుప్తయనియును రెండు
విధంబులనుండును- శ్రౌతియు నార్థియు నని వెండి
యు రెండు విధములు- వాక్యసమాసతద్ధిత గతంబు
లని వెండియు మూడు విధంబులు- ఉపమానోపమే
య సాధారణధర్మోపమావాచకంబులు నాల్గుం జెప్పిన
చోం బూర్ణ- అందులో నొక్కటి యొండెం గొన్ని
యొండెం జెప్పకున్న లుప్త- ఉ- ముఖము పద్మము
వలె సుందరంబై యున్నదన్నచోం బూర్ణోపమ-
ఇందు ముఖ ముపమేయము- పద్మ ముపమానము సుం
దరత్వము సాధారణ ధర్మము- వలెనన్నది వాచ
కంబు. ముఖము పద్మమువలె నున్నది ముఖము ప
ద్మసుందరము- అని యిట్లు చెప్పినచో లుప్త. ముఖ
ము పద్మము వలె నున్నదని యిట్లు ఇవార్థకంబుల
గు శబ్దంబు లుపమావాచకంబులయినచో శ్రౌతి- ప

ద్మమునకు సరిగా నున్నదని యిట్లు సదృశార్థక శబ్దంబు
లట్లయినచో నార్థి - ముఖము పద్మమువలె సుందరంబని
యిట్లు పదములు విడియున్నచో వాక్యగ - ముఖము పద్మ
సమము - ముఖము పద్మసుందరమని యిట్లున్నచో స
మాసగ - ముఖము పద్మవద్భాసమానంబని యిట్లు వతి
ప్రత్యయంబు గూర్చినప్పుడు తద్ధితగ.

ఉపమేయము నుపమానంబగుటయు - నుప
మేయంబున నుపమాన కైముత్యంబుం బ్రతీపము -
పద్మము ముఖమువంటిది యున్నను పద్మంబుండను
ముఖంబేలా యున్నను ప్రతీపము - పద్మము పగలే శోభ
నము - ముఖము రేయుంబగలును శోభనంబని యిట్లు
విశేషము చెప్పుచో వ్యతిరేకము

విరోధనిబంధనములలో విరోధంబాభాసంబ
యినచో విరోధము - కారణము లేక కార్యము గల్గు
ట విభావన - కారణ సామగ్రియున్నం గార్యము గలు
గమి విశేషోక్తి - కారణవిరుద్ధకార్యము వొడముటయు
ననర్థము వొడముటయు విరూపవస్తుఘటనమును విష
మము - విరుద్ధకార్యోద్యోగనా విచిత్రము - కార్యకా
రణములు వ్యధికరణములగుటయసంగతి - ఒండొం
టికిం గారణమ్ముం గార్యమునగుటయన్యోన్యము - ఒ
క్కదానిచే సాధించినది దానిచేతనే మఱియొక్క-
చో వ్వన సాధించినచో వ్యాఘాతము. సంనిధాన

యున్నను దాని గుణము గలుగమియతద్గుణము. ఆ
ధారాధేయములు రెండింటికిం దగమియధికము. ఆ
ధారములేక యాధేయ ముండుటయు నొక్కయా
ధేయంబనేకాధారముల నుండుటయు నశక్యవ
స్త్వంతరంజేయుటయు విశేషము.

ఉ- ఈరాజు నిమలతరవారిధార శత్రువుల
కు సంతాపము సేయునన్నచో విరోధము. ఈతని
శత్రువులు గుహాంజొచ్చుటరాత్రి లేకయె చీకటి వా
డము నన్నచో విభావన. వారికిం బగలును వెలుం
గు లేదయ్యె నన్నచో విశేషోక్తి. ఈతని ఖడ్గంబతినీ
లంబు తెల్లని కీర్తింగనెనన్నను ఈతని శత్రువులు వి
యము నకై యుద్ధభూమిం జేరి నంబ్రతుకునకై చే
టువచ్చెనన్నను రాజధానులనుండు శత్రురాజులకు
వనవాసము గలిగెనన్నను విషమము. రాజులనర్గళ
ముగా నేనుంగు నెక్కుటకీతని యొసంగ నేనుగులది
గ్గజంబులన్నచో విచిత్రము. ఈతండు భూభారమువహిం
చ సామంతరాజమస్తకములు నమ్రములయ్యె నన్నచో
వనంగతి. సింహాసనం బెక్కుటనీతండొప్పినీతం
డెక్కుటని సింహాసనంబొప్పె నన్నచో నన్యోన్యము.
ఇతండు బాహుబాల భాగ్యమునే యశంబునన్న
చో వ్యాఘాతము. ఇతని కీర్తి దిక్కులపూనంబర్విసం
తెల్ల దనము వాయదయ్యె నన్న నతద్గుణము. ఈతని

కీర్తియతి విస్తీర్ణంబైయు నీబ్రహ్మాండకంధమునని
ముడెనన్నచో నధికము. మహాపురుషులకీర్తి వారు లేక
న్నం దోచుచున్నను- ఈతని శత్రువుల కెందునీరునిరూ
పడోచున్నను- ఈతనికటాక్ష పాత్రంబగు వాఁడు
లోకోత్తర కృత్యములం జేయుచున్నను విశేషము.

వాక్యన్యాయమూలములు.

ఏక్రమంబున సంబద్ధార్థము లుద్దిష్టములగునా
క్రమంబుననె యనూద్దేశము యథాసంఖ్యము- పె
క్కుచోటుల సంభావనీయంబగు నర్థము నొక్కచో
నియమించుట పరిసంఖ్య- ఒక్కటిచెప్పిన మఱియొ
క్కటికైముత్యన్యాయమున సిద్ధించుట యర్థాపత్తి-
తుల్యబలములలో నొక్కటి నియమించుట వికల్పము-
అనేకములొక్కమాఱు గలుగుట సముచ్చయము-
ప్రశ్నోత్తరంబులొండొం బ్రశ్నంబూహించుటకుఁ
దగిన యుత్తరంబొండె నుత్తరము.

ఉ. ఈతని గావిర్భరోన్నత్య సద్గుళ్ళంబు
లుండ సముద్రాది దిగ్గజంబు లేలా యన్నచో య
థాసంఖ్యము- ఈతని రాజ్యకాలమున నతివృష్టికత్రు
ష్ట్రీ నేత్రంబులనే యన్నం బరిసంఖ్య- ఈతనికోప
మునకు దేవతలె వడంకు నరింకనన్యులం జెప్పనేలా
యన్న నర్థాపత్తి- ఓ రాజాలారా యీతనికెదు
టందలలు వంచుఁడు- లేనిచో విండ్లు వంచుఁడు అ

న్నచో వికల్పము- ఇతండు సింహాసనమెక్క సాధు
హృదయములు ప్రసన్నంబులయ్యెన సాధుహృదయ
ములు కలుషంబులయ్యెనన్నచో సముచ్చయము-
ముఖ్యకథనమెయ్యది కులవిద్యయన్నను- ఇతండు
రాజ్యము నొందినది మొదలు ధర్మంబు ప్రతిష్ఠితంబై
యుండెననిప్పుడడుగుట యేమియన్న నుత్తరము.

లోకన్యాయమూలంబులు.

కాలాంతరమున ప్రత్యక్షంబట్లు చెప్పుచో
భావికము- ఒకటిగాని మతియొకటియిచ్చుట పరివృత్తి-
తత్తిరస్కారంబు సేయంజాలక తదీయతిరస్కారం
బు సేయుట ప్రత్యనీకము- తనగుణము విడిచి యన్య
గుణముం గొనుట తద్గుణము- ఒక్కపని సేయంబూని
నచోఁ గాకతాళీయన్యాయంబున నం గారణాంతరం
బు సమకూడుట సమాధి- అనురూపపదార్థసంఘట
న సమము. అందముగా నున్నదియున్నట్లు చెప్పు
చో స్వభావోక్తి- వస్తుసమృద్ధిని వర్ణించుచో నుదా
త్తము- ఒకటివిడుచుచో రమ్యత్వంబొండె నరమ్య
త్వంబొండెం జెప్పుచో వినోక్తి.

ఉ. ఈభూమియెల్లందొల్లి యాదివరాహదం
ష్ట్రాగ్రంబున మంటిచుక్కవలె నుండెనన్నను భావిక
ము- ఈరాజునకు మంచిపలుకు లొసంగి కవీంద్రు
లు మత్తగజంబులుగొనిరన్నచోఁ బరివృత్తి- ఈతని

ప్రతాపంబున కోడి బాడబంబే తద్గాంభీర్య బంధువ
గు సింధువును వేఁచుమన్నదన్నచోఁ బ్రత్యనీకము-
ఇతని పదనఖకాంతుల భూపాలకిరీటమణులు వెల్లన
య్యెనన్నం దద్గుణము- రణాంగణంబున రాజులిత
ని వేడుకొనం బోవుచో గాలిచేఁ గసవు నోరులం దూ
రుట యనుకూలంబయ్యె నన్నచో సమాధి- మదము
గారం గర్ణతాళంబుల విసరుచుం దొండం బాడించు
చు నేగు నేనుంగన్నచో స్వభావోక్తి- ఈ రాజుం జే
రిన పండితులయిండుల వాకిళ్ల మదగజములు గట్టంబ
డియె నన్నచో నుదాత్తము- ఇతని గుణవర్ణన లేని కా
వ్యం బేమి కావ్యం బన్నచో వినోక్తి.

తర్కన్యాయ మూలములు.

పదార్థం బొండె వాక్యార్థం బొండె హే
తు వయినచోఁ గావ్యలింగము- సాధ్యసాధనంబులం
జెప్పుచో ననుమానము- ఒక్కయర్థముం జెప్పి దా
ని సాధించు నర్థాంతరంబుఁ జెప్పుట యర్థాంత
రన్యాసము.

ఉ. శత్రురాజుల లలాటలిపి యితని నఖచం
ద్రికా సేచనంబున నుచ్ఛిన్నం బయ్యె నన్నచోఁ గా
వ్యలింగము- రజోధూమంబు వెడలెం గాన నీతని ప్ర
తాపాగ్ని వొడమె నన్నచో ననుమానము- సత్సంగం
బున దుష్టులు సాధువులగుదురు ఈ రాజు సన్నిధాన

ఖ్యసంగలియుఁ గృతయుగంబయ్యెనన్నచో నర్థాం
తరన్యాసము.

శృంఖలావైచిత్ర్యమూలములు.

పూర్వపూర్వంబునకుత్తరోత్తరంబు కారణం
బైనచోఁ గారణమాల - విశేషణంబైనచో నేకావళి -
లబ్ధోత్కర్షంబైనచో మాలాదీపకము - ఉత్కృష్టం
బైనచో సారము.

ఉ. విద్యచేత వినయంబు గలిగె వినయ
మున గుణార్జనంబు గుణార్జనంబునం బ్రజాను
రాగంబన్నచోఁ గారణమాల - ఈపట్టణము సుజ
నశోభితము - సుజనులు విభవశాలులు - విభవము ధై
ర్యసహితమన్నచో నేకావళి - భాగ్యాతిశయంబు
భూమిం జెందె - భూమియారాజభుజంబుం జెందె -
భుజము ప్రతాపముం జెందె - ప్రతాపము లోకత్ర
యముం జెందెనన్నచో మాలాదీపకము - లోకము
లలో భూలోకంబు శోభిలు భూలోకమున నీదేశంబీ
దేశమున నీపురమీపురము లోరాజన్నచో సారము.

తిరోధానమూలములు.

ప్రకాశంబైనది గూఢముఁ జేసి చెప్పినచో వ్యా
జోక్తి - ఒక్కవస్తువు మఱియొక్క వస్తువున గూఢం
బయినచో మీలనము - ఒక్కవిధమునం జెప్పిన వా
క్యము మఱియొక్క విధమున నన్యులయోజించినచో

వక్రోక్తి- గుణసామ్యమున వస్త్వంతరములో వేఱు గాఁగానరామి సామాన్యము.

ఉ. పాణిగ్రహణమునరోమహర్షణము గాఁ-దమీ కానిలంబతిశీతంబన్నచో వ్యాజోక్తి - ఈతనిశత్రురాజుల స్త్రీలు తమయాలింగనమునంబతులకుఁబొడము స్వేదకంపాదులభయ మూలకములని తలంతురు అన్నచో మీలనము- నీవు సాలకానసరమ్యవని యొరుఁడన నాయెడ సాలవనం బెక్కడిదనుట వక్రోక్తి- ఇతనికీర్తి చేనన్నియుండెల్లనివైన బ్రహ్మతనవాహనము వెదకుచున్నాడన్నచో సామాన్యము.

ప్రతీయమానౌపమ్యములు.

ఆరోప విషయమున కారోప్యమాణముచే నుపరంజకంబయినచో రూపకము- అదిసావయవము- నిరవయవము - పరంపరితమునని మూఁడు విధములనుండును- అందు సావయవమునకు సమస్తవస్తువిషయంబు నేకదేశవివర్తియునని రెండుభేదములు- నిరవయవమునకుఁ గేవలము మాలారూపకము నని రెండు. పరంపరితమునకును శ్లిష్టనిబంధనమును శ్లిష్టనిబంధనము నని రెండును కేవలమును మాలారూపమునని రెండును- ఇట్లెనిమిది భేదములు.

ఉ. ముఖపద్మము నేత్రభ్రమరశోభితంబని యుట్టవయవావయవుల రూపించినచో సమస్తవస్తు విష

యము - గుణపుష్పంబుల నీరాజు దిక్కులం బరిమళిం
పం జేయునని యిట్లనవయవ రూపణంబు నేయనీ
రాజును కల్పవృక్షంబని యిట్లవయవి రూపణంబు
దోచుంగాన నేకదేశవివర్తి - శాఖా పద్మంబన్నచో
కేవలనిరవయవంబు - ఈతని కీర్తి - రాజ శిరోమా
లిక దిగ్గజశ్రోత్రచామరంబన్నచో మాలానిరవయ
వము - రూపకహేతు రూపకము పరంపరితము - ఈ
తని ఖడ్గరాహువు రాజమండలంబు మ్రింగుచున్న
దన్నచో శ్లిష్ట కేవలపరంపరితము. ఇతండు పద్మోల్లా
స రవి కువలయాలంకార చంద్రుండన్నచో శ్లిష్ట
మాలా పరంపరితము - ఈ రాజ చంద్రుని యశ
శ్చంద్రిక యెల్లెడను వెలుంగుచున్నచో నశ్లిష్ట కేవల
పరంపరితము. ఇతని విలాసము లుభయాంధకార
మధ్యాహ్నములు కైతవాతపత్రములన్నచో నశ్లిష్ట
మాలాపరంపరితము.

ఆరోప్యమాణము ప్రకృతోపయోగియయి
నచోఁ బరిణామము - సంశయము గల్గుచో సందే
హము - భ్రాంతి గల్గుచో భ్రాంతిమంతము - అనేకు
లొక్కని ననేకవిధముల నుల్లేఖించిన నుల్లేఖము - వ
ర్ణ్యమును గాదనుట యపహ్నవము -

ఉ- ఇతని యాజ్ఞామాలికను రాజులు మస్త
కములందాల్తురన్నను పరిణామము - ఇది ముఖం

బో పద్మంబో యన్న సందేహము- తుమ్మెదలు పద్మంబని ముఖముం జేరెనన్న భ్రాంతిమంతము - ఇతండు శౌర్యాకరంబని శత్రురాజులును- విద్యావిహారస్థానంబని పండితులు నెన్నుచున్నారన్న నుల్లేఖము - ఇది ముఖము గాదు పద్మంబన్నను ఇది పద్మముగాని ముఖము గాదన్నను ముఖవ్యాజమున నం బద్మంబె యొప్పుచున్నదన్న నపహ్నవము

ప్రకృతమున ప్రసిద్ధోపమానముగా నొండె దానికి హేతువొండె ఫలము నొండెం గల్పించుటయుత్ప్రేక్ష- అది వాచ్యయు గమ్యయునని రెండు విధములనుండు- వలె- అట్లు- నిక్కము - ధ్రువమిత్యాది శబ్దంబులం బ్రయోగించినచో వాచ్యయగు నవి లేనిచో గమ్యయగు.

ఉ. చీకటి చక్రవాక విరహాగ్ని ధూమంబువలెనున్నదన్నను స్వరూపోత్ప్రేక్ష - నీపాదంబులు భూమినుంచుట వలన నెఱ్ఱవారినవి నిక్కమన్నచో హేతూత్ప్రేక్ష- ముఖకాంతిం జెందుటకుఁగా బోలు చంద్రుండు పద్మముతో వైరము సేయుచున్నాడన్నచో ఫలోత్ప్రేక్ష- ఈమూడును వాచ్యోత్ప్రేక్షలు-ఇందు వలెను- నిక్కము- కాబోలును అనుశబ్దముల విడిచి చెప్పినచో గమ్యోత్ప్రేక్షయగును.

ఉపమేయంబు నెప్పక యుపమానంబె సెప్పి
నచో రూపకాతిశయోక్తి. ఉ. ఈ రాజకులంబున ని
ష్కల్పవృక్షములు వై. పద్మముఁ జూచి ముఖముం
దలంచితి.

సమానముం జూచి సమానముం దలంచుట
స్మరణము.

ప్రస్తుతంబుల కొండె నప్రస్తుతముల కొండె
సమాన ధర్మము సెప్పుట తుల్యయోగిత. ప్రస్తుతా
ప్రస్తుతములకది దీపకము.

ఉ. ఇతండు రాజ్యము సేయంగీర్తులను శత్రు
కాంతలకుం బాండిమ గలిగె నన్నం గూర్మమును శే
షుండును దిగ్గజములును నిస్సారములయ్యె నన్నం
తుల్యయోగిత. ఇంద్రుండు నీ రాజును లోకములం గా
చుచున్నారనన్నచో దీపకము.

వాక్యద్వయంబున వేఱుగా నొక్క సాధా
రణ ధర్మము సెప్పినం బ్రతివస్తూపమ. బింబప్ర
తిబింబభావమునకం జెప్పినచో దృష్టాంతము. ఉ. మం
దరము సముద్రమునకు క్షోభకము. ఈ రాజు శత్రు
వులకు క్షోభకుండు. అన్నచోఁ బ్రతివస్తూపమ. మేరు
వుకే ప్రశస్తి. ఈ రాజువే మహిమ యన్నచో దృష్టా
న్తము.

ఒక్కదానిలోఁ గూడ నొక్కదాని క్రియయ

యినచో సహోక్తి - ఉ - ఈతని ఖడ్గలతశత్రు కంఠముల యందు దేవస్త్రీ పుష్పమాలికలతోఁబడు చున్నదన్నను ఇతనికీర్తి దినదినమును సూర్యునితో నుదయంపుచున్న దన్నను సహోక్తి.

ఉపమాన ధర్మము పమేయమున నున్న దన్నను బింబ ప్రతిబింబభావము దోచుచో నిదర్శన - ఉ - ముఖము పద్మశోభం దాల్చుచున్నది.

ఉపమేయము పమానముకంటె విలక్షణరి బగుట వ్యతిరేకము - ఉ - పద్మము రేయి శోభిల్లదు- ముఖము రేయింబగలు శోభిల్లును-

అర్థము వేఱగుచో శబ్ద మొక్కటియయి నను శ్లేషము - ప్రకృతశ్లేషం బప్రకృత శ్లేషము భయశ్లేషము నని యది మూడు విధముల నుండును- వెండియును భంగ శ్లేషము ను సభంగ శ్లేషము నని రెండు విధము లగును - ఉ - వీరలు సుమిత్రా నందనులని రామలక్ష్మణుల నుద్దేశించి చెప్పినను - ఈతని కింగులభూభృత్తులు సాటియన్నను - ఇందునుచంద్రుండును కళానిధియన్నను శ్లేషము. ఇది నీరజంబన్నను పరమహిమంబన్నను సభంగ శ్లేషము.

ప్రతీయమాన వస్తుకములు.

ప్రస్తుత విశేషణంబు సామ్యంబున నప్రస్తుతంబుఁదోపించుచో సమాసోక్తి - సాభిప్రాయం

బయినచోఁ బరికరము - ఉ ఇతనివాణిసరసనగు ణసాలంకార యన్నచో నాయికదోఁచుంగాన సమాసోక్తి- చతుర్భుజుఁడు మాకు నాల్గుపురుషార్థము లనొసంగునన్న చోఁ బరికరంబు.

విశేషము దోఁచుటకుం జెప్పిననిషేధాభాసమాక్షేపము - ఉ. మేమశరణులమనుటయెట్లుసర్వలోకశరణంబవునీవుండనన్నచో నాక్షేపము.

నిందచే స్తుతియుండె స్తుతిచే నిందయుండెం దోఁచుచో వ్యాజస్తుతి- ఉ. ఇతఁడుబుద్ధిమంతుండట- పరోపకారంబులం జేసి తన కార్యంబులనుపేక్షించు నన్నను ఈతని శత్రువు లెంత సాహసికలుసంద్రము లంజొచ్చుచున్నారన్నను వ్యాజస్తుతి.

భేదంబున్ననభేదం బభేదంబున్నను భేదంబు సంబంధంబున్న నసంబంధం బసంబంధంబున్నను సంబంధంబును జెప్పినం గార్యకారణ పౌర్వాపర్యము నతిశయోక్తి-ఉ- ఇతఁడు కల్పవృక్షంబేయన్నను- ఇతని మహిమయన్యంబే పోయన్నను ఇతని సృష్టిబ్రహ్మసృష్టిలోనిది గాదన్నను- ఇతని ప్రస్తావము దేవలోకమున నడచినదన్నను- ఈయువతిదృష్టిప్రసారమునకు మున్నె మన్మథశరము లుపమునన్న నతిశయోక్తి.

ఒక్కటియె ఉపమేయమునుపమానమునయిన

చో ననన్వయము - పర్యాయమున రెండట్లయిన చో నుపమేయోపమ - ఉ - ముఖము ముఖమువంటి దియన్న ననన్వయము - ముఖము పద్మము వంటిది పద్మము ముఖము వంటిదన్నచో నుపమేయోపమ -

ప్రస్తుతార్థమునం బ్రస్తుతార్థము దోచినం బర్యాయోక్తి - అప్రస్తుతమున నది దోచిన నప్రస్తుత ప్రశంస - ఉ - ఈకని సైనికులు శత్రురాజుల యంతః పురదీర్ఘికల స్నానము సేయుచున్నారన్నచోం బర్యాయోక్తము - తుమ్మెదలు దిక్కులందిరుగుటచే నేమి లాభము - నవనవోదయంబై పున్నాగము పరిమళించుచున్నదే యన్నచో నప్రస్తుత ప్రశంస -

రసభావ రసాభాస భావశాన్త్యులితరాంగములయినచో రసవత్ప్రేయ ఊర్జస్వి సమాహితములనంబడు - భావోదయభావసంధి భావ శబలతలట్లయినప్పుడా పేరుల యలంకారములగునవి - యన్న తత్ప్రతవ్యాంగ్యసంగ్రహమునం జూచిన నవి స్పష్టంబగు.

అనేకాలంకారము లొక్క వాక్యమునం గూడినచో సంసృష్టి సంకరములగును - అవి తిలతండులముల వలె నన్యోన్య నిరపేక్షములయినచో సంసృష్టి - నీరక్షీరముల వలె నన్యోన్యసాపేక్షములయినచో సంకరము - చంద్రుని వంటి యీ ముఖము పద్మశోభం గాల్చున్నచో నుపమా నిదర్శనలకు


సంసృష్టి.

అంగాంగి భావము నేక వాచకానుప్రవేశ
మును సందేహమునని సంకరములు మూడు ఈతని
ఖడ్గధార శత్రువుల లలాటముల లిపులంగడు గంగా
బోలుఁబడుచున్నదియన్నచో నుపమోత్ప్రేక్షలకం
గాంగి భావము -

విలసత్సర్వమంగళుండితండు శివునివలెనొ
ప్పుననన్నచో నుపమాశ్లేషములకేక వాచకానుప్ర
వేశము - ఈ రాజచంద్రుండు రసికులాంబుధింబు
ట్టైనన్నచో నుపమారూపకములకు సాధకబాధకం
ములు లేవుగాన సందేహము ॥

ఇది శ్రీ పురవస్తు వేంకటరంగాచార్యు
లయ్యవారలుంగారిచే రచియింపంబ
డిన యలంకార సంగ్రహము.

VIZAGAPATAM.
Printed by A. C. Srinivasacharier,
Aisha Press. 1874.


14

డు- కాఁగానియట్టిభాగము స్వచిత్తము గాని ప్రా
యికము గాదు ఎందువలన నన్నను- స్మృతి గ్రంథకా
రులు శ్రుతులతాత్పర్యము లెస్సగా నెఱింగినవారలు
గానియన్యులు గారు- అట్టివారలు ప్రమాదవశమును
నంగాక శ్రుతి విరుద్ధార్థ వచనంబులు వలుకుదురే-
ప్రామాదికంబులో యున్న నెంత బుద్ధిమంతులకుఁ గ
లుగును - ప్రమాదో ధీమతామపి యను వచనంబు
సుప్రసిద్ధము గాదే.

అట్టి స్మృతులెయ్యవి యనినను-

మను స్మృతి అత్రి స్మృతి విష్ణుస్మృతి హారీత స్మృ
తి యాజ్ఞవల్క్య స్మృతి ఉశన స్మృతి అంగిరస్మృతి-
యమ స్మృతి ఆపస్తంబ స్మృతి- సంవర్త స్మృతి కాత్యా
యన స్మృతి బృహస్పతి స్మృతి- పరాశర స్మృతి- వ్యా
స స్మృతి శంఖ స్మృతి లిఖిత స్మృతి దక్ష స్మృతి గౌత
మ స్మృతి శాతాతప స్మృతి వసిష్ఠ స్మృతి-

మఱియును నారద పులస్త్య క్రతు దేవల- మ
రీచి పితామహ వ్యాఘ్ర పాద భరద్వాజాశ్వలాయన
బోధాయన భృగు మార్కండేయ గోభిల కౌశిక జా
బాలి ప్రజాపతి శౌనక గర్గ పుణ్డరీక వైఖనసి నారాయ
ణ విశ్వామిత్ర లౌగాక్షి వృద్ధమను వృద్ధవసిష్ఠ వృద్ధ
యాజ్ఞవల్క్యాది స్మృతులు ననేకంబులు గలవు.

ఇందులోఁ గొన్ని శ్లోక రూపములు గానున్న

వి కొన్ని వాక్యరూపములుగా నున్నవి.

ఇవి యెవ్వరు చేసిరన్నను ఆయా స్మృతుల నామంబుల నిరూపించినచో నవియొక్కొక్క ఋషి పేరనున్నవి- ఆయా ఋషులే చేసినారని యెంచుడు- కాని యిందొక్క సంశయ హేతువు గలదు- ఇందులో శ్లోక రూపములుగా నున్న స్మృతులు ఆయా ఋషుల కాలములనే పుట్టిన వనవలసియున్నవి అత్ర్యంగిరో బృహస్పతి దక్ష గౌతమాదులు మిక్కిలియుం బురాతనులు- వారలు వాల్మీకి కంటెను బ్రాచీనులు వాల్మీకి పుట్టకమున్ను వేదమంత్రము దక్క ఛందోనిబద్ధమగునది లేదని ప్రసిద్ధమయియున్నది- అందువలననే వాల్మీకి యాదికవియని చెప్పంబడియె నండ్రు- ఇట్లగుటనప్పుడు శ్లోక కవిత్వము పుట్టుట సంశయగ్రస్తమై యున్నది-

ఇంతియ గాక యీ స్మృతులలోనే కొందఱు శిష్యులు ప్రశ్నను చేయగా నాయా ఋషులు చెప్పినవాక్యములే యీ స్మృతులని కానవచ్చుచున్నవి- ప్రశ్నములు నుత్తరములును వాక్యరూపములగుట సహజము- గాని యప్పటి కప్పుడు వారు శ్లోకరూపములగు వాక్యములం బ్రశ్నములు సేయుచుండిరనియుం శ్లోక రూపములగు నుత్తరంబుల ఋషులు సెప్పిరనియు నమ్ముటకర్హంబై యుండలేదు. ఇంతియ

గాక మనువు చెప్పినది భృగువు గ్రంథరూపముగాఁ జేసినట్టు మనుస్మృతియందే కాన వచ్చుచున్నది-
శ్లో॥ ఇదం శాస్త్రంతు కృత్వాసౌ మామేవ స్వయమాదితః - విధివద్గ్రాహయామాస మరీచ్యాదీనహం మునీన్ - ఏతద్వోఽయం భృగుశ్శాస్త్రం శ్రావయిష్యత్యశేషతః। ఏతద్ధిమత్తోఽధిజగే సర్వమేషోఽఖిలం మునిః। తతస్తథా సతేనోక్తో మహర్షిర్మనునా భృగుః తానబ్రవీదృషీంత్సర్వాన్ ప్రీతాత్మా శ్రూయతామితి- అని (౧ అధ్యా) ౫౮, ౫౯, ౬౦ శ్లోకములు.

మఱియు యాజ్ఞవల్క్యస్మృతి వ్యాఖ్యానము సేయుచో విజ్ఞానేశ్వరయోగియు జ్ఞవల్క్యుండు ప్రశ్నోత్తర రూపంబుగాఁ జెప్పినది తచ్ఛిష్యుఁడెవ్వఁడో శ్లోక రూపంబుగాఁ జేసెనని చెప్పియున్నాఁడు యాజ్ఞవల్క్య శిష్యః కశ్చిత్ప్రశ్నోత్తర రూపం యాజ్ఞవల్క్య ప్రణీతం ధర్మశాస్త్రం సంక్షిప్య కథయామాస యథా మనుప్రోక్తం భృగుః- తస్యచాయం ప్రథమశ్లోకః- అని.

ఇందువలన ఋషులు చెప్పిన వాక్యంబులను సంగ్రహించి వారి శిష్యులు స్మృతి గ్రంథంబులను రచించినట్టు కానవచ్చుచున్నది.

ఇందు నుక్త సంశయంబు గలదు. వారిశిష్యులును వారి కాలంబుల యందే కదా వారు చేసియు

న్న యెడను స్వాయంభువ మనువు కాలంబులోని వాఁడయిన భృగుమహాముని చెప్పినట్లున్న మనుస్మృతిలో స్వాయంభువ మనువుగాక మఱి యీ యాఱుగురు మనువులు పుట్టిన వెనక తాను చెప్పుచున్నట్లుగాన వచ్చుచున్నది- స్వాయంభువస్యాస్య మనోష్షడ్వంశ్యామనవోఽపరే, సృష్టవన్తః ప్రజాస్స్వాస్స్వాను మహాత్మానో మహౌజసః- అని మను(౧ అ. ౬౧ శ్లో) భృగుమరీచ్యాదులో యన్నను సృష్ట్యాదియందే బ్రహ్మమానసపుత్రులై పుట్టిరని పురాణములంగానవచ్చుచున్నది.

ఇందువలన మున్ను మన్వాదులు శిష్యులకుపదేశించిన ధర్మములు శిష్యప్రశిష్యపరంపరాగతములయ్యెననియుం జిరకాలమునకు నా పరంపరలోని వార లెవ్వరో గ్రంథరూపంబుగాఁ జేసిరనియు నూహింపవలసి యున్నది-

ఇందు మఱియొక్కటి విచారింపవలసియున్నది- మన్వాదులు చెప్పినమాటలే యీ గ్రంథములలోఁ జెప్పంబడినవా లేక తత్కాలంబు వారలు మఱి కొన్ని కూడంజేర్చి చెప్పియున్నారా- మన్వాదులు చెప్పిన మాటలు మాత్రమే చెప్పిరన నవకాశంబు లేదు. ఎట్లంటేని మనుస్మృతియందు ౯ అధ్యాయంబున సంతానము లేని విధవకు నియోగంబున దేవరవ

పింగళాదు లప్పనం బుత్రోత్పత్తి సేయవలయునని చె
ప్పి- అది వేనుని రాజ్యకాలంబున నుండెననియు నా
పిదపవారలా ధర్మంబు గూడదని పరిహరించిరని
యుం జెప్పి నియోగము నిషేధింపంబడి యున్నది-

అయం ద్విజైర్హి విద్వద్భిః పశుధర్మో విగర్హి
తః। మనుష్యాణామపి ప్రోక్తో వేనే రాజ్యం ప్రశాసతి॥
౬౬॥ స మహీమఖిలాం భుంజన్రాజర్షిప్రవరః పు
రా। వర్ణానాం సంకరం చక్రే కామోపహతచేతనః
౬౭॥ తతః ప్రభృతి యో మోహాత్ ప్రమీతపతికాం
స్త్రియం। నియోజయత్యపత్యార్థం తం విగర్హం
తి సాధవః॥ అని.

ఈవాక్యము లందలివేను మొదటివాఁడగు
స్వాయంభువ మనువునెప్పటి సందర్భము గాదు గ
దా- ఇంతియ గాక విధవానియోగము కలియుగవ
ర్జ్యములం బరిగణింపంబడియున్నది- సకలధర్మ
సారజ్ఞుఁడగు వేదవ్యాసమహర్షి తా నీనియోగం
బున విధవలయందు ధృతరాష్ట్రాదులఁ బుట్టించెనని
మహాభారతంబునం గల్గును- ఇది ద్వాపరాంతము
న నడచినది- ఇట్లుండఁగా విధవానియోగము వేనరా
జ్యము గడచినది మొదలుగ నిషిద్ధమనుట యెట్లు- ఇం
దువలన నిట్టివాక్యము లాధునికులచేతం బ్రక్షిప్తము
లయ్యెనని యూహింపవచ్చును- అందువలన మనస్వా

దిస్మృతులుగానవచ్చు వాక్యంబులెల్లమన్వాదులు సె
ప్పినవిగావనిస్పష్టముగాఁ దెలియవచ్చును- అట్లైన
చో మన్వాదులు ధర్మములంజెప్పుటయేకల్లయనియు
నీగ్రంథము లన్నియు నాధునికకల్పితము లేయగునని
యుంజెప్పవచ్చునేయందురు- అట్లుగాదు- వేదము
ననే మనువుచెప్పిన ధర్మము మిక్కిలియు హితమని
చెప్పంబడియున్నది- స్మృతులలోచెప్పిన ధర్మం
బులు తరుచుగా వేద తాత్పర్యము ననుసరించి యు
న్నవి-విశేషించి యిందలిధర్మంబులంజూడ బహుదూ
రదృష్టిచే నైహికాముష్మికానేకఫలోపయోగులగు
నట్లుచెప్పంబడినవని బుద్ధిమంతులకుం దెల్లమగుచు
న్నది- ఇట్లుండ నన్నియుం గల్పితములనుటయెట్లు-
కావున మన్వాదులు సెప్పిన ధర్మంబులుం దత్తత్కా
లంబునం దముదృష్టిని ప్రజలకుహితము లనితో
చిన ధర్మంబులుంగూర్చియీ యుగంబులోని వారలే
యీగ్రంథంబులను రచించియుందురు- వారలుబహు
ప్రాజ్ఞులునుమనకంటెంబ్రాచీనులుంగానమనమెఱుఁ
గని యుత్పన్నవేదభాగంబుల నెఱింగినవారలుగాన
వారలు చేసినస్మృతులన్నియు నాదరణీయంబులే-
వారలును ఋషితుల్యులుగాన ఋషులని మనమొప్పు
కొనవచ్చును- వారిపేరులిట్టివని మనమెఱుఁగకున్న
ను ఎవ్వండే పేర ధర్మంబులు నిర్మించెనని నెయ్యా

స్మృతివచనంబులు మిక్కిలియుఁ బ్రామాణ్యంబులు-పరస్పరవిరుద్ధస్మృత్యుక్తంబులలో సమానబలంబు లగునట్లుదోఁచునది వైకల్పికంబులని యెఱుంగునది- పరస్పరవిరుద్ధస్మృతిభాగంబులలో శాఖాభేదంబులంగొందఱుకొన్నిటినాదరించియున్నారు-బహుజనసమ్మతంబగుట నట్లాచరించుటయె శ్రేయస్కరంబగును గాని యేస్మృత్యుక్తంబుచొప్పునం జేసినను వైదికధర్మభ్రష్టుండు గాకుండునని యెఱుంగునది- అందువలనందమతమశాఖవారలాచరించుస్మృతులంజెప్పినట్లు సేయుటశక్యంబుగాని యప్పుడు స్మృత్యంతరోక్తవిధినేనిఁ జేసినచోఁ గృతకృత్యుండని యెఱుంగవచ్చును గావనిన్ని స్మృతులుం గార్యకరంబులేయని యెఱుంగునది.

ఇంకొక్క రహస్యంబు గలదు- స్మృతులయందుం జెప్పు విధినిషేధంబులన్నియు నదృష్టప్రయోజనంబులె కావు- దృష్టప్రయోజనంబులం బట్టియు నుండును- అయినచో నవి ప్రత్యక్షాది ప్రమాణంబులనే తెలియంబడుం గదా యింక చెప్పనేలాయనందురు- అతి సూక్ష్మబుద్ధులకుం గాని తెలియ శక్యంబుగాని దృష్టప్రయోజన సాధనంబులు నుపదేశించుట యందఱకు నావశ్యకంబు- సూక్ష్మబుద్ధులు ప్రయత్న పూర్వకంబుగాక యెఱుంగరాని యర్థము న

ట్టి క్లేశంబు లేకుండం దెలుపుట వారలకుం గార్యక
రంబు. ఇతరులకది యజ్ఞాతజ్ఞాపనంబె యగును.
అట్లైనచో స్మృతులు ధర్మశాస్త్రంబులనుట యెట్లు
న్నను. ఇందు చెప్పంబడు దృష్టప్రయోజన సాధనం
బులు దద్ద్వారంబున నదృష్టసాధనంబులే యగును అ
దృష్టలాభంబున కుపయోగింపని దృష్టసాధనంబులు
చెప్పంబడవు. అద్వారకంబు గాంగొన్ని యనద్వా
రకంబు గాంగొన్ని యునదృష్ట ఫలసాధనంబులగు నిం
తియ విశేషంబు. గాన ధర్మశాస్త్రంబనుటకు బాధ
కంబు లేదు.

శ్రుతులయందు నైతం దృష్టఫలసాధనంబు
లైనవి తద్ద్వారంబున నే యదృష్టసాధనంబులగునని
పూర్వమీమాంసయందు నిరూపింపంబడుచున్నది.

కావున సర్వథా దృష్టఫలస్పర్శంబు లేనిచో
గేవలాదృష్టఫలకంబులగుం గాని యేమేని కొంద
త్స్పర్శంబున్నచో నట్లివి గావు. కాంబట్టి ప్రాయికం
బుగా స్మృత్యుక్త ధర్మంబులకు దృష్టఫలంబులు నె
దుకుచుండునది అవి యేమియుం దొరకొననిచోం గే
వలాదృష్టఫలకంబులని యెఱుంగునది.

ఇందుకుదాహరణంబు. నచైవాత్యశనం కుర్యాత్
అని యతిభోజనంబు వలదని చెప్పంబడినది. అతిభో
జన నిషేధము. ఆరోగ్య సాధకంబు. తద్ద్వారంబునే

నాయుర్వృద్ధి సాధకంబు- తద్ద్వారంబున స్వర్గ సాధకము గుచున్నది- ఈ యర్థంబు- అనారోగ్య మనాయుష్య మస్వర్గ్యంచాతిభోజనమ్- అను వాక్యంబున విశదీకరింపఁబడినది- ఇట్లు కొన్ని సుస్పష్టంబుగాఁ దెలియవచ్చును- కొన్నిటి ప్రయోజనంబులు విమర్శ సాధ్యంబులు ఎట్లన్నను.

" అసపిండాచ యామాతు రసగోత్రాచ యాపితుః- సాప్రశస్తా ద్విజాతీనాం దారకర్మణి మైథునే అని వివాహవిధిలోఁ గన్యక వరునకు సపిండురాలు గాకుండవలయుననియు సగోత్రురాలు గాకుండవలయుననియుం జెప్పంబడినది- వివాహఫలంబు పుత్రోత్పత్తి గాన నది శుక్లశోణిత సంభవంబు గాన నవి యేక శరీర సంబంధంబులైనచో బలహీనంబులయి పుత్రోత్పత్తి ప్రతిబంధంబు నొందెడు దుర్బల పుత్రోత్పత్తి నొందెం జేయును- కాఁబట్టి యెంత దూర సంబంధంబగునంత లెస్స యగు నిట్టి గూఢప్రయోజనము దూర విమర్శ సాధ్యము -

ఇట్లు విధినిషేధంబులకుం బ్రయోజన విమర్శంబెందుకన్నను -మూఢ గ్రాహంబున విహితంబులాచరించి నిషిద్ధంబులు మానెదననుకొను వాఁడొకఁడు పుడు ప్రమాదమునుం బొందునెట్లన్నను- గత్యంతరము లేనిచోటున విధినిషేధంబులలో నొకఁటి మన్నించి

నచో సూక్తానినతిక్రమింప వలసి వచ్చును-దాని మన్నించినచో దీని నతిక్రమింప వలసి వచ్చును. అట్టి యెడ వాని ప్రయోజనంబు లెఱింగినవాఁడు దేని ప్రయోజనంబనన్యథా సిద్ధమో దాని నాచరించి దేని ప్రయోజనం బన్యథా సిద్ధమో దాని నుల్లంఘించి ధర్మంబు నెడపుండు-నవివేకుండగని వాఁడు మూఢగ్రాహంబున సంశయగ్రస్తుండై రెండుం జేయంజాలక ధర్మభ్రంశంబు జెందు.

కావున నీకాలభేదంబునం గొన్ని ధర్మంబులు తత్కాలమునందలి ప్రాజ్ఞులు మాన్పుటయుం గానవచ్చుచున్నది- ఇదియె కలియుగ వర్జ్యంబులని కొన్ని ధర్మంబులు మాన్పుట కవకాశంబొసంగినది- అట్లుగాక స్మృత్యుక్తంబులెల్ల నవిచార్య ధర్మంబులయినచో వీరల యిష్టను చొప్పున నవి మాన్పుట కెట్లవకాశము గలుగును-

కావున నే-మశ్వాలంభం గవాలంభం సన్న్యాసం పలపైతృకం దేవరాచ్చసుతోత్పత్తిం కలౌ పంచ వివర్జయేత్ - అని నిషేధించుటయు వెండియు నందు లోఁబరిగణితంబయిన సన్న్యాసంబు ప్రాజ్ఞులుద్ధరించుటయుం గాన వచ్చుచున్నది- ఇందువలనం గలియుగ వర్జ్యంబులని కొంతకాలంబున మనుష్యు వ్యవస్థ చేసిన విధినిషేధంబులు గలవు-అవి

యప్పటి యనుపపత్తులం బ్రబల ధర్మబాధకంబుల
యినవి గాన వాటిని నిషేధించిరి- వానియనుపపత్తి
దీరిన కాలంబునం గూడ నాయంశంబు నాదరించి
యుండుట మూఢగ్రాహంబుగాన సన్న్యాసంబును
ద్ధరించినట్లు అట్టిధర్మంబులను ద్ధరింపవచ్చును- అదియె
ట్లనిన నక్షత పునర్వివాహంబు సేయుట వలనంద
త్కాలంబునం బ్రబలుండగువాండు కామాతురుడై యె
క్కొక్కండ నేకులం బెండిలియాడనుద్యుక్తుండై యిష్ట
లయినవారల- భర్తలకు నిమిత్తకల్పనంబునం గపటంబు
నహాని చేసి పెండిలి సేసికొనం దలంచుట మొదలగున
పాయంబుల నూహించి నిషేధించి యుందురు- ఇ
ప్పుడట్టి యుపద్రవంబులు లేకుండుటయు నంతు
కు బదులుగా విధవలు కామాతురలయి రహస్యకృ
త్యంబులం జేసి యవి ప్రకటంబులు గాకుండ భ్రూ
ణహత్యాదులు సేయ సాగుచున్నారు- గాన నిప్పు
డు వెండియు నదియుద్ధరించుట ధర్మంబని బుద్ధిమం
తులూహించుచున్నారుగదా- ఇట్టి సాధక బాధకం
బు లెఱుంగని వారలు కలియుగవర్జ్యములని చెప్పి
ననవీనవచనము నే మూఢగ్రాహముగా మన్నించు
చున్నారు- కాకున్నచో స్మృతి ధర్మంబులు నవీనవ్య
వస్థలచే మాఱినచో నంతకంటె నవీనులగు బుద్ధిమం
తులు సేయు వ్యవస్థలచే నవియును మాఱవచ్చునని

యేలతో చదు-

కాఁబట్టి స్మృత్యుక్త ధర్మంబుల మూలంబు
లెఱింగి నడుచువార లెన్నటికిని ధర్మంబు చెడకఁ
గాపాడుదురని యెఱుంగునది-

ఇది శ్రీ పరవస్తు వేంకటరంగాచార్య
లయ్యవారలుంగారిచే రచియింపంబ
డిన స్మృతి సంగ్రహము.

VIZAGAPATAM.
Printed by A. C. Srinivasacharier.
Arsha Press. 1874.